


# విభారే

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర్ రెడ్డి శనివారం 02-12-2023 సంపుటి : 06 సంచిక : 84 పేజీలు : 8 వెల : రూ 3-00




చెన్నై: బంగాళాఖాతంలో ఏర్పడిన మిచాంగ్ తుఫాను దూసుకొస్తున్నది. అది డిసెంబర్ 4న తమిళనాడు రాజధాని చెన్నై, ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నం మధ్య తీరాన్ని తాకే అవకాశం ఉన్నదని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇటీవల బంగాళాఖాతంలోని దక్షిణ అండమాన్ సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారిందని, ఈ వాయుగుండం శనివారం నాటికి తుఫాన్‌గా మారే అవకాశం ఉందని, ఆ తర్వాత వాయవ్య దిశగా పయనించి డిసెంబర్ 4న తెల్లవారుజామున తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ నడుమ తీరాన్ని తాకే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. తుఫాన్ ప్రభావంతో ఇప్పటికే తమిళనాడులో భారీ వర్షాలు కురుస్తున్నాయి. చెన్నైతోపాటు పలు జిల్లాల్లో నిన్నటి నుంచి వర్షం పడుతూనే ఉంది. దాంతో అనేక లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నేటి నుంచి మరో నాలుగు రోజులపాటు తమిళనాడులో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది. తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు, నాగపట్నం, రామనాథపురం, చెన్నై ప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. తుఫాను హెచ్చరికల నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. చెన్నైలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాట్లను పర్యవేక్షించారు. రాష్ట్రంలో వర్షపాతం పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చెన్నై కార్పొరేషన్ ప్రారంభించిన 1913 హెల్ప్‌లైన్‌కు వచ్చిన కాల్స్‌కు కూడా సమాధానం ఇచ్చారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమకు కూడా ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. తుఫాను తీరంవైపు దూసుకొస్తుండటంతో మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దంటూ భారత వాతావరణ కేంద్రం హెచ్చరించింది. భారీ వర్షాలు కురవనుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. సహాయక బృందాలను కూడా సిద్ధం చేశారు. అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భారీ భద్రత..

జిల్లాల వారీగా ఓట్ల లెక్కింపు కేంద్రాలు



హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఇక ఓట్ల లెక్కింపు మిగిలింది. పోలింగ్ కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లలో ఈవీఎం మెషిన్లను భద్రపరిచారు. దీంతో స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఈవీఎంలను భద్రపరిచిన గదుల వద్దకు ఎవరినీ అనుమతించడం లేదు. మూడు షిఫ్టుల్లో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఓట్ల లెక్కింపు ప్రారంభమయ్యే వరకు ఆ పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు.

## అధికారంలోకి వచ్చాక అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం

లోకేశ్‌ను కలిసి సమస్యలు తెలిపిన బాధులు
దివ్యాంగుల చట్టం అమలుకు చర్య తీసుకుంటామని హామీ
తూర్పులో కొనసాగిన లోకేశ్ యువగళం యాత్ర

కాకినాడ,డిసెంబర్1 : టీడీపీ అధికారంలోకి వచ్చాక చట్టపరిధిలో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయంచేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. టీడీపీ యువనేత నారా లోకేష్‌ను అగ్రిగోల్డ్ బాధితులు కలిశారు. అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలపై లోకేష్ స్పందిస్తూ సీఎం జగన్‌పై విమర్శలు గుప్పించారు. 'మాటతప్పడం, మడప తిప్పడం జగన్మోహన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య. అగ్రిగోల్డ్ బాధితులకు ఇప్పటికీ న్యాయం జరగకపోవడం దురదృష్టకరం. లోకేష్ యువగళం పాదయాత్ర తూర్పుగోదావరి జిల్లాలో కొనసాగుతోంది. పాదయాత్రలో భాగంగా కాకినాడలో లోకేష్‌ను దివ్యాంగుల జేఏసీ ప్రతినిధులు కలిసి సమస్యలు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. జగన్ అధికారంలోకి వచ్చాక విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారన్నారు. దివ్యాంగులపై కనీసం మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గత నాలుగున్నరేళ్లలో ఒక్కరికి కూడా మూడు చక్రాల మోటార్ సైకిల్, పనిముట్లు ఇవ్వలేదన్నారు. స్వయం ఉపాధికి సంబంధించిన సబ్సిడీ లోన్లు





మంజూరు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక దివ్యాంగుల హక్కుల చట్టం అమలుకు చర్యలు తీసుకుంటామన్నారు. దివ్యాంగులకు విదేశీవిద్య, చంద్రన్న పెళ్లికానుక అమలు చేస్తామన్నారు. దివ్యాంగులపై దాడులకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని లోకేష్ హెచ్చరించారు. పాదయాత్రలో భాగంగా కాకినాడలో లోకేష్‌ను దివ్యాంగుల జేఏసీ ప్రతినిధులు కలిసి సమస్యలు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. జగన్ అధికారంలోకి వచ్చాక విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారన్నారు. దివ్యాంగులపై కనీసం మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గత నాలుగున్నరేళ్లలో పనిముట్లు ఇవ్వలేదన్నారు. స్వయం ఉపాధికి సంబంధించిన సబ్సిడీ లోన్లు మంజూరు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక దివ్యాంగుల హక్కుల చట్టం అమలుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## జనసేనకు ప్రజలే అండదండ


ప్రజల కోసమే మా పోరాటం
జనసేన పెట్టినప్పుడు ధైర్యమే ఆయుధం
యువత అండదండలతోనే ముందుకు సాగుతున్నాం
వైసిపి ప్రభుత్వ వైఫల్యాలపై రాజలేని పోరాటం
ఎపిలో ఎన్నికలకు మరో వందరోజులే ఉన్నాయి
ఇప్పటి నుంచే కదనరంగంలోకి దిగాల్సిందే
జనసేన విస్తృతస్థాయి సమావేశంలో పవన్ కళ్యాణ్




## 70.74 శాతం పోలింగ్..

### భువనగిరిలో అత్యధికం, హైదరాబాద్‌లో అత్యల్పం..

హైదరాబాద్: తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ చెప్పారు. రాష్ట్రంలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు ఓట్లు ఎక్కువగా నమోదయ్యాయని చెప్పారు. గురువారం జరిగిన పోలింగ్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించడం కోసం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధాకారి వికాస్‌రాజ్ హైదరాబాద్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్‌కు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు .రాష్ట్రంలో మొత్తం 70.74 శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. 2018 ఎన్నికలతో పోలిస్తే 2023లో పోలింగ్ 3 శాతం తగ్గిందని చెప్పారు. 2018లో 73.37 శాతం పోలింగ్ నమోదైందని వెల్లడించారు. రాష్ట్రంలో డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరుగుతుందని, అందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఓట్ల లెక్కింపు కోసం




మొత్తం 49 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఇది మంచి ఫలితాలను ఇచ్చిందని అన్నారు. ఈ ఎన్నికల్లో లక్షా 80 వేల మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. ఓట్ ఫ్రమ్ హోమ్ మంచి ఫలితాలను ఇచ్చిందని, 80 ఏండ్లు పైబడిన వారికి ఓట్ ఫ్రమ్ హోమ్ అవకాశం కల్పించామని అన్నారు. ఎన్నికల కోసం 2 లక్షల కంటే ఎక్కువ మంది సిబ్బంది కష్టపడ్డారని చెప్పారు. రాష్ట్రంలో రీపోలింగ్‌కు అవకాశం లేదని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో అత్యధికంగా 90.03 శాతం, హైదరాబాద్‌లో అత్యల్పంగా 46.56 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. ఇక నియోజక వర్గాల వారీగా చూస్తే మునుగోడులో అత్యధికంగా 91.5 శాతం, యాకుత్‌పురాలో 39.6 శాతం పోలింగ్ నమోదైందని వికాస్ రాజ్ వెల్లడించారు. చాలా చోట్ల రాత్రి 9.30 వరకు పోలింగ్ జరిగిందని తెలిపారు. ఆదివారం ఉదయం 8.00 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెకిస్తారని, ఉదయం 8.30 గంటల నుంచి ఈవీఎంలలోని ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని ఆయన చెప్పారు. ఈసారి ఓటర్లలో 18, 19 ఏండ్ల వయసున్న వారు 3.06 శాతం ఉన్నారన్నారు.

## హమాస్ సభ్యుల ఉగ్రదాడి.. ముగ్గురు మృతి..!

జెరూసలెంలో ఘాతుకం.



ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణను పొడిగించిన వేళ.. జెరూసలెంలో తాజాగా ఉగ్రదాడి చోటు చేసుకొంది. కారులో వచ్చిన ఇద్దరు పాలస్తీనా సాయుధులు జెరూసలెంలోని వైజ్‌మన్ స్ట్రీట్‌లో ఓ బస్టాప్‌లో నిలిచిన ప్రజలపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ముగ్గురు చనిపోగా.. మరో ఆరుగురు గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ దాడి జరుగుతున్న సమయంలో.. విధులు ముగించుకొని వెళుతున్న ఇద్దరు సైనికులు, ఆయుధం ఉన్న ఓ పౌరుడు ఈ ఉగ్రవాదులపై ఎదురుదాడికి దిగారు. ఈ ఘటనలో ఆ ఇద్దరు ఉగ్రవాదులు కూడా మరణించారు. వీరిద్దరిని తూర్పు జెరూసలెంకు చెందిన మురాద్ నమార్, ఇబ్రహీం నమార్‌గా గుర్తించారు. వీరి నుంచి ఎం-16 రైఫిల్, హ్యాండ్ గన్ స్వాధీనం చేసుకోగా.. వాహనంలో భారీగా మందుగుండు సామగ్రి ఉన్నట్లు గుర్తించారు. అంతర్గత నిఘా సంస్థ షిన్‌బెట్ సెక్యూరిటీ ఏజెన్సీ కథనం ప్రకారం వీరు గతంలో హమాస్ సభ్యులుగా పనిచేసినట్లు తేలింది. మురాద్ అనే వ్యక్తి 2010 నుంచి 2020 వరకు ఉగ్ర కుట్ర కేసులో జైలు జీవితం గడిపాడు. 2014లో ఇబ్రహీం కూడా జైలుకు వెళ్లాడు. ఈ నిందితులు తాజాగా దాడి జరిపిన ప్రదేశంలో ఏడాది క్రితం బాంబు దాడి జరిగింది. అక్టోబర్ 7న హమాస్ చేసిన దాడితో ఇజ్రాయెల్-వెస్ట్‌బ్యాంక్ మధ్య కూడా తీవ్ర ఉద్రిక్తతలు మొదలయ్యాయి. గాజా నుంచి నాడు దాదాపు 3,000 మంది హమాస్ సభ్యులు ఇజ్రాయెల్‌లోకి దూసుకెళ్లి 1,200 మందిని హత్య చేశారు. దాదాపు 240 మందిని బందీలుగా పట్టుకొన్నారు. దీంతో హమాస్‌ను నామరూపాల్లేకుండా చేసేందుకు ఇజ్రాయెల్ గ్రౌండ్ ఆపరేషన్‌ను మొదలుపెట్టింది. ఈ ఆపరేషన్‌లో కొన్ని వేల మంది గాజా వాసులు మరణించగా.. వందల కొద్దీ హమాస్ సొరంగాలను ఇజ్రాయెల్ ధ్వంసం చేసింది.

## కృష్ణా జలాల వివాదం..

సుప్రీంకోర్టులో విచారణ వాయిదా



ఢిల్లీ: నేడు సుప్రీంకోర్టులో కృష్ణా జలాల వివాదం కేసుపై విచారణ జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర జలశక్తి విజ్ఞప్తి మేరకు ఈ వివాదంపై కేసు విచారణను జనవరి 12కు కోర్టు వాయిదా వేసింది. అయితే, కృష్ణా ట్రిబ్యునల్‌కు నూతన విధి విధానాలు ఇవ్వడాన్ని ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ క్రమంలో విచారణ సందర్భంగా దీనిపై కౌంటర్ దాఖలు చేసేందుకు తమకు మరింత సమయం కేంద్ర జలశక్తిశాఖ న్యాయవాది.. సుప్రీంకోర్టును కోరారు. దీంతో, విచారణను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం వాయిదా వేసింది. ఇదిలా ఉండగా.. ఏపీ, తెలంగాణ మధ్య కృష్ణా జలాలను పునః పంపిణీ చేయాలని ఇటీవల కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే.

# సంపాదకీయం

శనివారం 02-12-2023

## దిగొస్తున్న రష్యా

20 మాసాలు నిండిన ఉక్రెయిన్ రష్యా యుద్ధం ఇప్పట్లో అంతమయ్యే సూచనలు కనిపించడం లేదు. ఆధునిక ప్రపంచ నిత్య జీవనంలో అదీ ఒక భాగమైపోయింది. ఈ యుద్ధ వార్తలను ప్రజలిప్పుడు పట్టించుకోడం లేదు. ఈ స్తబ్ధ తను కొంచెం ఛేదిస్తూ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తాము శాంతి చర్చలకు వ్యతిరేకం కాదని, ఉక్రెయినే సహకరించడం లేదని అన్నారు. జి 20 పరోక్ష సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఇంతకు ముందు ఢిల్లీలో జరిగిన జి20 అధిపతుల ప్రత్యక్ష సమావేశానికి పుతిన్ హాజరు కాలేదు. చర్చలకు తాను వ్యతిరేకిని కాదని ఆయన చెప్పుకొన్న సమయంలోనే రష్యా, ఉక్రెయిన్ రెండూ పరస్పర దాడులను ముమ్మరం చేసినట్టు వార్తలు వచ్చాయి. డజనుకి పైగా యుద్ధ డ్రోన్లను, ఒక క్షిపణిని రష్యా తమపై ప్రయోగించిందని, వాటిని కూల్చివేశామని ఉక్రెయిన్ వైమానిక దళ అధికార్లు తెలియజేశారు. ఉక్రెయిన్‌లోని విద్యుత్ కేంద్రాలపై గురి పెట్టి రష్యా దాడులు పెంచిందని చెబుతున్నారు. ఉక్రెయిన్ కూడా అమెరికా, యూరపు నుంచి తనకు అందుతున్న సాయంతో రష్యాపై తీవ్రంగానే పోరాడుతున్నది. 2022 ఫిబ్రవరిలో మొదలైన రష్యా దాడుల వల్ల ఉక్రెయిన్‌లో ఇంత వరకు 10 వేల మంది మరణించారని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. ఈ గణాంకాల సేకరణ ఇంకా జరుగుతున్నదని వాస్తవంలో ఈ సంఖ్య ఎక్కువగానే వుండవచ్చునని సమితి తెలియజేసింది. మృతుల్లో సగం మంది గత మూడు మాసాలలోనే యుద్ధానికి బలి అయిపోయారని సమితి వెల్లడించింది. మృతుల్లో బాలల సంఖ్య కూడా అపరిమితంగానే వుంది. యుద్ధం మొదలైన తర్వాత గత ఏడాది చలికాలంలో ఉక్రెయిన్ పౌరులు విపరీతంగా కష్టాలు ఎదుర్కొన్నారు. రష్యా దాడుల వల్ల 60 లక్షల మంది ఉక్రెయిన్ పౌరులు నిర్వాసితులై యూరపు దేశాలకు తరలిపోయారని తెలుస్తున్నది. పుతిన్ చెప్పినట్టు నిజంగానే రష్యా చర్చలను కోరుకొంటూ వుంటే అవి ఎందుకు జరగడం లేదు, ఎవరి మధ్య చర్చలు జరిగితే ఈ యుద్ధానికి తెరపడుతుంది అనేవి కీలకమైన ప్రశ్నలు. యుద్ధాన్ని విరమిస్తే ఎవరి షరతుల మీద జరగాలి అనేది ముఖ్యమైన అంశం. ఇంత కాలం ఎంతో ఖర్చు పెట్టి, అమెరికా ఆంక్షలకు గురవుతూ సాగిస్తున్న యుద్ధాన్ని తాను వీగిపోయే షరతుపై విరమించడానికి రష్యా బొత్తిగా సిద్ధపడదు.అలాగే ఉక్రెయిన్ చేతులెత్తేసి తన మానాన తాను బతకడానికి నిర్ణయించుకొంటే అందుకు అమెరికా గాని, యూరపు దేశాలు గాని సమ్మతించవు, అనుమతించవు. ఉక్రెయిన్ లోని డోనెస్క్, ఖేర్సన్, లుహాన్స్, మైకోలాయువ్, జపోరిజ్యా, ఓబ్లాస్ట్ అనే ప్రాంతాలను రష్యా ఆక్రమించుకొని వున్నది. క్రిమియా 2014లోనే రష్యాలో భాగమైపోయింది. ఈ భూభాగాలన్నింటినీ తిరిగి సాధించుకోవాలని ఉక్రెయిన్ కోరుకోడంలో తప్పేమీ లేదు. అయితే రష్యా అందుకు అంగీకరిస్తుందా? పుతిన్‌ను అధికారం నుంచి తప్పించి యుద్ధానికి ముగింపు చెప్పే సామర్థం అమెరికాకు కలుగుతుందా? ఇది అంత సులభంగా తోచడం లేదు. మరి యుద్ధానికి ముగింపు ఎలా, ఎప్పుడు? ఐక్యరాజ్యసమితి అనే ఉత్సవ విగ్రహం వైఫల్యం పదే పదే రుజువు అవుతూనే వుంది. ఇది యుద్ధాల కాలం కాదు అని ప్రధాని మోడీ చేసిన ఉద్బోధ గాలిలో కలిసిపోయింది. దానిని చెవిన పెట్టేవారెవరూ లేరు. గాజాపై దాడులలో స్వల్ప విరామం సాధించిన పద్ధతిలోనే ఉక్రెయిన్ యుద్ధ క్షేత్రంలో కూడా ఆట విడుపు ఒప్పందాన్ని కుదర్చగలిగే శక్తియుక్తులు ఎవరికీ లేవు. రెండు వైపులా అలసిపోయి ఇక చాలిద్దాం అనుకొనే పరిస్థితిని ఊహించలేము. ఉక్రెయిన్‌కు అదే పనిగా విరాళాలు, సైనిక సాయం అమెరికా, యూరపు దేశాల నుంచి లభిస్తున్నది. జర్మనీ 1.3 బిలియన్ యూరో (1.4 బిలియన్ డాలర్లు) ల సైనిక సాయాన్ని ఉక్రెయిన్‌కు ప్రకటించింది. రష్యాతో ఉక్రెయిన్ చేస్తున్న సాహసోపేతమైన, ఖరీదైన పోరాటాన్ని ఆరాధనా పూర్వకంగా సమర్ధిస్తున్నాం, దాని పట్ల సంఘీభావాన్ని ప్రకటిస్తున్నామని జర్మనీ రక్షణ మంత్రి బోరిస్ పిస్టోరియస్ చేసిన ప్రకటన ఈ యుద్ధం ఇప్పట్లో చివరికి చేరే అవకాశాలుయూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు చార్లెస్ మైకెల్ ఉక్రెయిన్ రాజధానిని ఇటీవలే సందర్శించారు. ఉక్రెయిన్‌లో రష్యా మద్దతు గల అధ్యక్షుణ్ణి తొలగించిన ఘట్టానికి పదేళ్ళు నిండిన సందర్భంగా దానికి సంఘీభావంగా యూరపు దేశాల ప్రతినిధులు కీవ్‌ను సందర్శిస్తున్నారు. కాబట్టి ఇది కేవలం రష్యా ఉక్రెయిన్ల మధ్య యుద్ధం ఎంత మాత్రం కాదు. రష్యాకు, అమెరికా, దాని మిత్ర పక్షాలకు సాగుతున్న ప్రాబల్య సంఘర్షణ ఇది. ఇదిలా కొనసాగినంత కాలం మానవాళికి మంచి జరగదు. చైనా చొరవతో, అమెరికా మద్దతుతో చర్చలకు అవకాశాలు ఎప్పటికైనా అంకురిస్తాయేమో వేచిచూడాలి.

# ఇంటింటికీ జగనన్న నమ్మకం :ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి



విభారె న్యూస్ డిసెంబర్ 01 నందవరం..శుక్రవారం రోజు ఎమ్మిగనూరు నియోజకవర్గ నందవరం మండల పరిధిలోని నది కైరవాడి గ్రామంలో నూతన సచివాలయ భవనం ను ప్రారంభించి, అనంతరం ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి (వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తల తో ర్యాలీగా వైఎస్సార్సీపీ జెండాను ఆవిష్కరించి, అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డును ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వై ఏపీ నీడ్స్ జగన్ ఏపీ కి జగన్ ఎందుకు కావాలంటే ప్రజలకు సీఎం జగనన్న నవరత్నాలలో భాగంగా ప్రవేశ పెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్ష నగదు బదిలీ అలాగే పరోక్ష ప్రయోజనాల బదిలీ లబ్ది చేకూర్చే విధంగా మన ప్రభుత్వం పాలన సాగిందన్నారు. మనందరి కళ్ళ ఎదుటనే ఇంత మొత్తంతో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా పూర్తి పారదర్శకంగా, కుల, మత, ప్రాంత, వర్గ, పార్టీ తేడా లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని కాబట్టే మరలా మన "ఆంధ్రప్రదేశ్ కి జగనే మళ్ళీ కావాలంటూ", మా నమ్మకం నువ్వే జగనన్న అన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మేలు చేసి ఉంటే రాబోయే ఎన్నికల్లో ధైర్యంగా వైఎస్సార్సీపీ ఓటు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల అధ్యక్షుడు, సర్పంచ్ లు, జెసిఎస్ మండల కన్వీనర్, కన్వీనర్లు, గృహా సారథులు, గ్రామ సచివాలయం సిబ్బంది, వాలెంటర్స్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బంజరు భూములను పేదలకు పంపిణీ చేయాలి : సిపిఐ జిల్లా నాయకుల డిమాండ్

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 01:-నంద్యాల జిల్లాలో బడా అసాములు బినామీ పేర్లతో ఉన్న మిగులు భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకుని కోనేరు రంగారావు కమిటీ సిఫార్సుల మేరకు అర్హులైన నిరుపేదలకు భూములను పంచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు. డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు సంజీవులు. డి. శ్రీనివాసులు.పాల్గొన్నారుఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శిఎన్ రంగనాయుడు మాట్లాడుతూ. రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో రెవిన్యూ శాఖ మంత్రిగా కోనేరు రంగారావు భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వ భూములను పంచాలని ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ కమిటీలో కొన్ని సిఫార్సులు అమలు చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రభుత్వ అధికారులు దానిని నిర్వీర్యం చేయడం జరిగిందనివిమర్శించారు.నంద్యాల జిల్లాలో వేల ఎకరాల ప్రభుత్వ బంజరు పోరంబోకు .మిగులు భూములను ఏ ప్రభుత్వం అధికారం ఉంటే ఆ అధికార పార్టీకి చెందిన నాయకులురెవిన్యూ అధికారులతో కుమ్ముక్కయి. భూ కబ్జాలు. బినామీ పేర్లతో భూములను ఆన్లైన్లో రికార్డులో చేయించుకోవడం జరిగిందని భూమిలేని నిరుపేద రైతులు వందలాదిమంది వ్యవసాయ కార్మికులగా మారారని వారిని గుర్తించి




రెవెన్యూ అధికారులు భూములు పంచాలని అన్నారు.. ఇప్పటికైనా ప్రభుత్వ రెవెన్యూ అధికారులు కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులు అమలు చేసే విధంగా ప్రభుత్వ మిగులు గుర్తించి భూములను అరులైన వారికి పంచాలని లేనిపక్షంలో సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

# నాగరాజు, జ్యోతిల వివాహానికి హాజరైన టిడిపి నేతలు...



విభారె న్యూస్ డిసెంబర్ 01 ఎమ్మిగనూరు..శుక్రవారం ఎమ్మిగనూరు మండలం, కె. తిమ్మాపురం గ్రామంలో శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం నందు టిడిపి కార్యకర్త కురువ వీరేష్ కుమారుడు నాగరాజు, జ్యోతి ల వివాహం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు టిడిపి నేతలు ఆరవీటి సుధాకర్ శెట్టి, కదిరికోట ఆదెన్న, కె. తిమ్మాపురం గ్రామ టిడిపి నాయకులు బి.కురువన్న,బి. టి. చిన్న హనుమంతు తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంపులు నంద్యాల తాసిల్దార్ శ్రీనివాసులు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 01- ఓటరు నమోదుకు శనివారం ఆదివారం రెండు రోజులు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో తాసీల్ధార్ శ్రీనివాసులు మాట్లాడుతూ డిసెంబర్ 2, 3 తేదీల్లో జరిగే స్పెషల్ క్యాంపెనింగ్ ను నంద్యాల పట్టణ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . స్పెషల్ సమ్మర్ రివిజన్ - 2024 లో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు పట్టణ మండలంలోని అన్ని పోలింగ్ బూతులలో బీల్వోలు అందుబాటులో ఉండి 2024 జనవరి 1 లోపు 18, 19 ఏళ్లు కలిగిన యువతను కొత్త ఓటర్ నమోదు, ఓటర్ కార్డులో ఏవైనా తప్పులు ఉంటే సరి చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ఓటరు లిస్టు చెక్ చేసుకొని బూత్ లెవల్ ఆఫీసర్లకు తెలియ జేస్తే వారు వాటికి తగిన ఫారాల ద్వారా చర్యలు తీసుకుంటారని తెలిపారు .

# 05.12.2023 మంగళవారం రోజు అనగాష్టమి సందర్భంగా దత్తాత్రేయ స్వామికి విశేష పూజలు...



విభారె న్యూస్ డిసెంబర్ 01 కర్నూలు (జిల్లా ప్రతినిధి)..05-12-2023వ తేదీన శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం నందు మంగళవారం అష్టమి సందర్భంగా శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి అనఘాష్టమి వ్రతం నిర్వహించబడును ఈ వ్రతం చేసుకోవడం వల్ల గురు బలం పెరుగుతుంది ఉద్యోగము,వివాహము లో ఆటంకాలు తొలుగుతాయి,విద్య బుద్ధులు కలుగుతాయి, వైవాహిక జీవితంలో సమస్యలు తొలగిపోవడానికి,సకల కష్టాల నుండి విముక్తి పొంది స్వామి వారి అనుగ్రహం కలుగుతుంది. అలాగే శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి దత్త ఫలం భక్తాదులు కట్టుకొని స్వామివారి సంపూర్ణ అనుగ్రహమును పొందగలరని కోరుకుంటున్నాము.అనఘాష్టమి వ్రతం ప్రధానముగా -1116/-సామూహికంగా -300/-సంకల్పం -116/-దత్త హోమంప్రధానంగా:3500/- .హోమ సంకల్పం:116/- వివరములకు సంప్రదించగలరు .9440533770దేవాలయం ఫోన్ పే గూగుల్ నెంబరు:8896123777.

# పులిమద్ది గ్రామంలో పశువైద్య శిబిరం

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 01 . నంద్యాల జిల్లా నంద్యాల మండలం పులిమద్ది గ్రామము నందు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, నంద్యాల వారి ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన పులిమద్ది గ్రామం నందు పశు వైద్య శిబిరము శుక్రవారం నిర్వహించారు . ఈ శిబిరం నందు డాక్టర్ వెంకటేశ్వర్లు , గ్రామ సర్పంచ్ గారి ఆధ్వర్యంలో పశువులకి మినరల్ మిక్సర్ పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమం నందు శాస్త్రవేత్తలు డాక్టర్ శివరామకృష్ణ ,డాక్టర్ భాస్కరరావు, పశు వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచి రఘురామిరెడ్డి, వి ఏ ఏ సురేష్ రెడ్డి మరియు గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు .



# జిల్లా కార్యదర్శిగా బి. తిమ్మరాజు ఎన్నిక...



విభారె న్యూస్ డిసెంబర్ 01 కర్నూలు.బిజెపి కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శిగా బితిమ్మరాజు అనునేను ఎన్నికైన సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీమతి దగ్గుపాటి పురందేశ్వరి జిల్లా అధ్యక్షులు శ్రీ కునిగిరి నీలకంఠ కిసాన్ మోర్చా అధ్యక్షులు బిసిఈరన్న కోడుమూరు అసెంబ్లీ వేల్పులగోపాల్ నాకు వెనువెంట ఉండి ప్రోత్సహించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదములు నాకు ఈ బాధ్యతను మరింత పార్టీ బలోపేతం చేసే విధంగా కృషి చేస్తాననినాపైఉంచిననమ్మకాన్ని వమ్ముచేయకుండా తూచ తప్పకుండా పాటిస్తానని గతంలో శ్రీనరేంద్రమోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో కర్నూలు జిల్లా కిసాన్ మోర్చా రైతుల సమస్యలను అక్కడ మెలకువలను తెలుసుకోవడానికి గుజరాత్ పరివేక్షణ చేయడం జరిగినది తెలుపుతున్నాను వేల్పులగోపాల్ మాట్లాడుతూ భారతీయ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా బితిమ్మరాజును సన్మానించిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లేష్ నాయుడు ఓబిసి మోర్చా గూడూరు రూరల్ మండల అధ్యక్షుడు వెంకటేష్ యువ మోర్చా ఉపాధ్యక్షుడు రాజు నాగన్న మహేష్ పాల్గొని ఎన్నిక కావడం కోడుమూరు అసెంబ్లీకి కర్నూలు జిల్లాకు ఆనందదాయకం దీనిలో భాగంగా రైతులకు వారిలో సమస్యలకు నిరంతరం పాటు పడుతూ ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఆశిస్తున్నాను.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం లో నూతన అర్చకులుగా రాతన గురు ప్రసాద్ స్వామి నియామకం..



విభారె న్యూస్ డిసెంబర్ 01 ఎమ్మిగనూరు..స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గత కొన్ని సంవత్సరములుగా ఆలయ అర్చకులుగా కరణం నరసింహారావు పౌరోహితాన్ని నిర్వహిస్తున్నారు. ఆయనకు గత కొన్ని రోజులుగా అనారోగ్య కారణం వల్ల ఆయన స్థానంలో రాతన గురు ప్రసాద్ స్వామిని ఆర్యవైశ్య సంఘం నియామకం చేయడం జరిగినది.

## 04.12.2023 3వ సోమవారం రోజు అష్టలక్ష్మి దీపోత్సవ, భస్మాభిషేకం...

విభారె న్యూస్ డిసెంబర్ 01 ఎమ్మిగనూరు..4-12-2023 కార్తీక 3వ సోమవారం సాయంత్రం గం? 5-30 ని.లకు శ్రీ వాసవి కళ్యాణ మండపము నందు అష్టలక్ష దీపోత్సవము, భస్మాభిషేక కార్యక్రమము జరుగును. ఈ కార్యక్రమములో పాల్గొనువారు క్రింద కనపరచిన వారికి రూ. 150/-లు కట్టి తమ పేరును నమోదుచేసి టోకన్ పొందవలెను.సంప్రదించవలసిన పేర్లు /సెల్ నెం.లు:1.శ్రీమతి గుర్రేవుల స్వరూపరాణి -9603547043.2.శ్రీమతి ఎన్. గౌరి-9492810417.3.శ్రీమతివాయగండ్లశ్రీదేవి- 94933243694. శ్రీమతి డి.వి.లక్ష్మి-94911641705.శ్రీమతిప్రతాప్భార్గవి -7013030056.6.శ్రీమతిడి.వి. సుజన -9492401001.7.శ్రీమతి చిలుకూరు మాధవి-9908988275.8.శ్రీమతి పొల్ల రాధ -886203324.సంకల్పపూజ:వి. శ్రీదేవి గ్రూపు వారిచే...పంచామృత అభిషేకము:పి.రాధ గ్రూపు వారిచే..విభూతితో అష్టోత్తర శతనామావళి అర్చన ఎస్ గౌరి గ్రూపు వారిచే జరుపబడును.తీసుకొనిరావలసిన వస్తువులు: పసుపు, కుంకుమ, అక్షింతలు, విడి పూలు, కూర్చొనే చాప, చిన్నప్లేటు,సంధ్యావందనం సామగ్రి, 2 వత్తుల కట్టలు, నూనె, శివుని అష్టోత్తరం బుక్కు, 1 న్యూస్ పేపర్, 1 టెంకాయి, 2 దీపాలు, ఊదుబత్తీలు, కర్పూరం (5 బిల్లలు), శివలింగం, 1 చిన్న టవలు, 1 ట్రే, 1 అగ్గిపెట్టె, 1 క్యాండిల్ గలగంట, మంగళ హారతి పలక.గమనిక :ఆ పేరు నమోదుఖచ్చితముగా ఖచ్చితంగా చివరి తేది: 30-11-2023 గురువారం సాయంత్రంలోపు.టోకన్ లేనిచో పాల్గొనే అవకాశం ఉండదు.12 ప్రమిదలు, అష్టోత్తరానికి కావలిసిన విభూది సమితి వారే సమకూర్చెదరు.భస్మాభిషేకం:54 కేజీల భస్మంతో మృత్యుంజయ మహామంత్రముతో మహా శివలింగానికి అభిషేకం జరుపబడును. కార్యక్రమం తదుపరి అల్పాహారం ఏర్పాటు చేయడమైనది.

## ఏపీలో మొదలైన ఎన్నికల కాక...

నెల్లూరు, డిసెంబర్ 1,ఏపీలో కాక మొదలు కానుంది. రాజకీయ పార్టీలన్నీ ఎలక్షన్ ఫైట్కు సిద్దవుతున్నాయి. ఇదే తరుణంలో ఆశావహులు కూడా ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. అయితే ఇప్పటిదాకా ఇంచార్జ్‌గా ఉంటూ డబ్బు ఖర్చు చేసిన మా పరిస్థితి ఏంటి అంటూ టెన్షన్ పడుతున్నారు కొందరు నేతలు. ఇప్పుడు నెల్లూరు జిల్లా కందుకూరు తెలుగుదేశం పార్టీ నేతలు పరిస్థితి కూడా ఇలానే ఉంది..!వైసీపీ, టీడీపీ రెండు ప్రధాన రాజకీయ పార్టీలు కీలకంగా భావిస్తున్న జిల్లా నెల్లూరు. ఇక్కడ క్లిన్ స్వీప్ చేయాలన్న వ్యూహంతో ఉన్నాయి రెండు పార్టీలు. టికెట్ల విషయంలో వైసీపీతో పోల్చితే టీడీపీలో ఇంకాస్త కన్ఫ్యూజన్ ఎక్కువగా ఉంది. కందుకూరు టీడీపీలో అయితే టికెట్టు కోసం ఆశావహుల లిస్ట్ రోజు రోజుకు పెరుగుతోంది. 2014 లో వైసీపీ నుంచి గెలిచిన పోతుల రామారావు టీడీపీ అధికారంలోకి రాగానే జంప్ అయిన 23 మంది ఎమ్మెల్యేలలో ఒకరు.2019 లో మానుగుంట మహిదర్ రెడ్డి వైసీపీ తరపున విజయం సాధించారు. 2019 తర్వాత పోతుల రామారావు వ్యక్తిగత కారణాల వల్ల టీడీపీలో యాక్టివ్‌గా లేరు. దీంతో అక్కడ ఇంటూరి నాగేశ్వర రావు, ఇంటూరి రాజేష్ అనే ఇద్దరు నేతలు పోటీ పడ్డారు. ఇంచార్జ్ పదవి కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేయగా చివరకు ఇంటూరి నాగేశ్వరరావుకు అవకాశం ఇచ్చింది అధిష్టానం. ఇప్పుడు పోటీ మళ్లీ మొదలైంది. కోటపాటి జనార్దన్ అనే సీనియర్ నాయకుడు కందుకూరు అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. ఇంచార్జ్ పదవి విషయంలో ఇంటూరి రాజేష్, నాగేశ్వరరావు మధ్య ఉన్న విభేదాలు పార్టీ గెలుపుపై ప్రభావం చూపుతాయన్న ఆందోళనను వ్యక్తం చేస్తోంది పార్ల కేడర్.ఇక ఈ ఇద్దరి పోరు ఇలా ఉండగా కోటపాటి జనార్దన్ పోటీ పడడం ఎక్కడికి దారి తీస్తుందోనని అనుకుంటుండగా, ఇప్పుడు మరో నాయకుడు లైన్ లోకి వచ్చారు. అతనే మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు. నేను యాక్టివ్ అయ్యాను టికెట్టు నాకే ఇవ్వాలని ప్రయత్నాలు ముమ్మరం చేశారు. వైసీపీ నుంచి టీడీపీకి వచ్చిన నాకు కాకుండా ఇతరులకు ఇచ్చి నాకు అన్యాయం చేయొద్దని అధిష్టానం వద్ద రిక్వెస్ట్ పెట్టారట. దీంతో చివరకు ఏం జరుగితుందోనని క్యాడర్ టెన్షన్ పడుతుందట.

# జనసేనకు ప్రజలే అండదండ

**ప్రజల కోసమే మా పోరాటం**
**జనసేన పెట్టినప్పుడు ధైర్యమే ఆయుధం**
**యువత అండదండలతోనే ముందుకు సాగుతున్నాం**
**వైసిపి ప్రభుత్వ వైఫల్యాలపై రాజలేని పోరాటం**
**ఎపిలో ఎన్నికలకు మరో వందరోజులే ఉన్నాయి**
**ఇప్పటి నుంచే కదనరగంలోకి దిగాల్సిందే**
**జనసేన విస్తృతస్థాయి సమావేశంలో పవన్ కళ్యాణ్**



అమరావతి,డిసెంబర్1: వైసీపీకి భావజాలం లేదని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యల కోసం జనసేన రాజీలేని పోరాటం చేస్తోందని, ఇదే జనసేనతో ఉన్న బంధం అన్నారు. ప్రజలు జనసేనను నమ్మారని, పోరాటానికి స్ఫూర్తిని ఇచ్చారని అన్నారు. తెలంగాణలో పోరాటం చేయడానికి ఇదే కారణమని అన్నారు. అలాగే ప్రధాని అంతటి వ్యక్తి జనసేన బలాన్ని గుర్తించడం చిన్న విషయం కాదన్నారు. శుక్రవారం నాడు జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నేతలతో పవన్ కళ్యాణ్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. పవన్ అధ్యక్షతన జరిగిన భేటీలో నాదెండ్ల మనోహర్, నాగబాబు, రాష్ట్రస్థాయి నేతలు పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాట కార్యాచరణ ప్రకటించారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై జనసేన నేతలతో చర్చించారు. జనసేన, టీడీపీ ఉమ్మడిగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఈ సందర్భంగా చర్చించారు. అనంతరం పవన్ మాట్లాడుతూ...వైసీపీ వంటి పార్టీలకు ఈ పరిణామాలు ఇబ్బంది అనిపిస్తాయి. బీజేపీ, టీడీపీతో ఎలా కలుస్తారని నన్ను అంటున్నారు. అసలు నన్ను విమర్శించే అర్హత వైసీపీలో ఎవరికీ లేదు. నేను ఏ నిర్ణయం తీసుకున్నా అది ప్రజలు క్షేమం, రాష్ట్ర అభివృద్ధే ముఖ్యంగా తీసుకుంటాను. జనసేనకు యువతే పెద్ద బలం. రాష్ట్రంలో జనసేనకు ఆరున్నర లక్షల క్యాడర్ ఉంది. నేను మొదట్నుంచీ పదవులు కోరుకోలేదు. స్వార్థం వదిలేయాలని నేతలను కోరుతున్నాను. చేసే పని, పోరాటమే మనకు గుర్తింపు ఇస్తుంది. యువత ధైర్యంగా ముందుకు వచ్చి ఓటు వేయాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. ఇతర రాష్ట్రాల యువత కూడా మనకు మద్దతిస్తున్నారు. జనసేన యువత బలం చూసి బీజేపీ పెద్దలే ఆశ్చర్యపోయారు. నన్ను, నా భావజాలాన్ని నమ్మే యువత వస్తున్నారు. నేనేం చేసినా దేశ సమగ్రత గురించే ఆలోచిస్తాను. నేను మొదట్నుంచీ పదవులు కోరుకోలేదు. స్వార్థం వదిలేయాలని నేతలను కోరుతున్నాను. చేసే పని, పోరాటమే మనకు గుర్తింపు ఇస్తుంది. యువత ధైర్యంగా ముందుకు వచ్చి ఓటు వేయాలని ముందునుంచీ పిలుపు ఇచ్చానని చెప్పారు. ఏపీ భవిష్యత్తును ఒన నిర్దిష్టమైన విధానంలో అభివృద్ధి పథంలో నడిపించాలి. ఏపీలో ఎన్నికల కోసం వంద రోజుల సమయమే ఉంది. మనం ప్రజల్లోకి వెళ్లాలి.జనసేన పార్టీ స్థాపించినప్పుడు గుండె ధైర్యం తప్ప నాతో ఎవరూ లేరు. జనసేనకు బలం మన యువతరం. రెండు కోట్ల లోపు బ్జడెట్‌తో నేను పార్టీ పెట్టాను.జనసేనకు 13వేల మందిగా ఉన్న యువత నేడు 6 లక్షలకు చేరారు. ప్రజలు నాకు ఇస్తున్న గౌరవంతో నాకు మరింత కృతజ్ఞత పెరుగుతుంది. సమస్యలు పట్ల స్పందించడమే నా విధానం. సుగాలి ప్రీతి విషయంలో చాలా ఆవేదన చెందాను. పది మందికి డబ్బులు ఇవ్వకుండా స్వచ్ఛందంగా యువత తరలి వస్తున్నారని పవన్ కళ్యాణ్ తెలిపారు. హైదరాబాద్‌లో అత్యల్ప ఓటింగ్ బాధాకరం. తెలంగాణ ఎన్నికల ఓటింగ్ శాతం చూసి బాధ కలిగించింది. బీజేపీ వంటి జాతీయ పార్టీ అధ్యక్షులు కూకట్‌పల్లిలో జనసేన కండువా కప్పుకుని ప్రచారం చేయడం ఆనందం కలిగించింది. జనసేనకు కమిట్‌మెంట్‌తో పనిచేస్తున్న యువతను చూసి వారు ఆశ్చర్యపోయారు. యువత ఆదరణ చూసే తెలంగాణలో 8 చోట్ల పోటీ చేశాం.మాజీ సీఎం కుమార్తె, సీఎం సోదరిగా ఉన్న వారు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి నిలపలేక పోయారు. తెలంగాణలో నేను పెద్దగా పర్యటనలు చేయలేదు. నచ్చి నాతో కలిసి యువత అడుగులు వేసింది. ఎనిమిది స్థానాల్లో వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పోటీ చేశారు. జనసేన ఐడియాలజీ నచ్చే వారు ముందుకు వచ్చారు.జనసేన అనేది వ్యక్తుల పార్టీ కాదు... భావజాలంతో నడిచే పార్టీ... ఇది భవిష్యత్తులో తప్పకుండా కనిపిస్తుంది. ప్రాంతీయ పార్టీలకు వ్యతిరేకం అన్న బీజేపీ జనసేనను మిత్ర పక్షంగా కలుపుకుందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# మా హక్కు ప్రకారమే సాగర్ నీళ్లు విడుదల

## మంత్రి అంబటి రాంబాబు



అమరావతి,గురువారం నాడు నాగార్జున డ్యామ్ లో 13వ గేటు వరకు స్వాదీనం చేసుకున్నాం. దాని పై చాలా మంది చాలా రకాలుగా మాట్లాడుతున్నారు. తెలంగాణ లో ఒక పార్టీకి అనుకులంగా, ఉద్దేశపూర్వకంగా నిన్న గొడవ సృష్టించారని అంటున్నారని ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.తెలంగాణ ఎన్నికల వేళ కావాలనే జగన్ ఇదంతా చేయించారని కొంతమంది ఆరోపణలు చేస్తున్నారు. నిన్న మేము చేసింది న్యాయమైనది.. ధర్మమైనది. రాష్ట్ర విభజన సమయంలో కృష్ణనది నీటి పంపకాలు చేసింది. కృష్ణనది నీటి పంపకాల విషయంలో కృష్ణా రివర్ బోర్డు కి అప్పగించమని కేంద్రం కోరిన తెలంగాణ ప్రభుత్వం ఒప్పుకోలేదు. నిన్న కిషన్ రెడ్డి కూడా ఇదే విషయాన్ని చెప్పారు. తెలంగాణ ప్రజలకు కూడా నిన్నజరిగిన దాంట్లో వాస్తవాలు తెలుసుకోవాలి. చట్టపరంగా ఏపీ పరిధిలో ఉండాల్సిన 13వ గేట్ నిర్వాహణ తెలంగాణ తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వం ఏపీ భూభాగంలో చెక్ పోస్ట్ లు పెట్టింది. దీనికి కారణం చంద్రబాబు ప్రభుత్వం హయాంలో తీసుకున్న నిర్ణయాలే. ఏపీ భూభాగంలో ఉన్న ప్రాంతంలోకీ మాత్రేమే వెళ్ళాం. సాగర్ నీటి విడుదల కు తెలంగాణ ప్రభుత్వం అనుమతి తీసుకోవాలా?. తెలంగాణ దయతో ఏపీ లో రైతులకు నీళ్లు ఇవ్వాలా?. విభజన చట్టంలో ఏపీ కి కేటాయించి భూభాగంలోకి మాత్రేమే ఏపీ పోలీసులు వెళ్ళారు.. అది తప్పు అనే చెప్పే హక్కు ఎవరికి లేదని అయన అన్నారు.ఏపీ కి కేటాయించి 66శాతం నీటిని మాత్రమే మేము ఉపయోగించుకుంటున్నాం. మా హక్కుల్లో వేలు పెట్టడానికి తెలంగాణ ప్రయత్నిస్తుంది. సాగర్ నీటి విషయంలో చంద్రబాబు ఫెయిల్ అయ్యారు. ఇప్పుడు జగన్ తీసుకున్న నిర్ణయాలతో మన హక్కులు మనం సాదించుకున్నాం. ఎవరితో మా గొడవలు లేవు. మా హక్కు ప్రకారమే నిన్న నీళ్లు విడుదల చేసాం. మా వ్యూహం ప్రకారమే సరైన సమయంలో డ్యామ్ పై మన హక్కులు సాధించుకున్నామని మంత్రి అన్నారు.ఏపీ హక్కుల సాధించినందుకు అందరూ అభినందించాలి. ఎన్నికల కోసం చేయాల్సిన అవసరం మాకు లేదు. ఏపీ పోలీసుల మీద కేస్ పెట్టడం అన్యాయమైన చర్య. మా హక్కు ప్రకారమే నీళు విడుదల చేసుకున్నాం..తెలంగాణ ఎన్నికల్లో చంద్రబాబు కుల సంఘాలు కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చాయి. చంద్రబాబు అతర్గతంగా ఎవరికి మద్దతు ఇచ్చారు తెలంగాణ ప్రజలకు తెలుసు. తెలంగాణలో మా పార్టీ పోటీ చేయలేదు. తెలంగాణ ఎన్నికలతో మాకు ఎలాంటి సంబంధం లేదు.అక్కడ ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా మాకు ఎలాంటి ఇబ్బంది లేదని అయన అన్నారు.

# ఏపీలో డిసెంబర్ లోనూ...హీట్ వేవ్స్

విశాఖపట్టణం, డిసెంబర్ 1, విచిత్రంగా డిసెంబర్ నెలలో కూడా గతంలో ఎన్నడూ లేని విధంగా భరించలేని స్థాయిలో వేడి గాలులు వీయడం మనందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. దీనికి గల కారణాలను అన్వేషించే పనిలో పడ్డారు సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ అండ్ డౌన్ టు ఎర్త్ కి చెందిన 'ఇండియాస్ అట్లాస్ ఆన్ వెదర్ డిజాస్టర్స్' అనే సంస్థ. దీని నివేదిక ప్రకారం 2023లో అన్ని దక్షిణ భారత రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యధిక హీట్‌వేవ్ రోజులు నమోదయ్యాయి. ఆంధ్రాతో పోలిస్తే తెలంగాణలో కొన్ని రోజులు వేడిగాలులు తక్కువగా ఉండగా, కర్ణాటకలో కొన్ని రోజులు అసాధారణంగా వేడి వాతావరణం నెలకొంది. ఈ విపరీత వాతావరణ సంఘటనలు ఆంధ్రప్రదేశ్‌లో పలు ప్రాణాలను బలిగొనగా కొన్ని పంటల ఉత్పత్తిపైనా ప్రభావితం చేశాయి. సాధారణంగా ఆంధ్రప్రదేశ్ దక్షిణాదిలో మిగతా రాష్ట్రాలతో పోలిస్తే ఎక్కువ హీట్‌వేవ్‌లకు గురవుతుంటుంది. ప్రతి వేసవిలో ఒకటి లేదా రెండు స్పెల్స్ ఉంటాయి. అయితే గతంలో కంటే భిన్నంగా 2023 రికార్డు స్థాయిలో అత్యధిక ఉష్ణోగ్రతలను చూసింది.రాష్ట్రంలో విస్తృతంగా విపరీతమైన వడగాల్పులకు కారణాలు అనేకం ఉన్నాయి. ప్రధానంగా రుతుపవనాల రాక ఆలస్యంగా రావడం. దానివల్ల గాలిలో పెరిగిన తేమ ఉష్ణోగ్రత పరిస్థితులను మరింత దిగజార్చాయి. ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబరు మధ్య 45 రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ తీవ్రమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంది. ఈ ప్రతికూల వాతావరణ రోజులలో 22 హీట్‌వేవ్ రోజులు ఉన్నాయి. ఇది 2023లో దక్షిణ భారత అన్ని రాష్ట్రాల్లో అత్యధికం కావడం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది. పొరుగున ఉన్న తెలంగాణలో 2023లో 13 హీట్‌వేవ్ రోజులు నమోదయ్యాయి. అయితే కర్ణాటకలో నాలుగు రోజులు అసాధారణంగా వేడి వాతావరణం నమోదైంది.భారతదేశంలో జనవరి నుండి సెప్టెంబరు వరకు 273 రోజులలో 235 రోజుల్లో తీవ్రమైన వాతావరణ సంఘటనలను చవిచూసింది. గత ఏడాది 241 రోజులతో పోలిస్తే ఇది కాస్త తక్కువే కానీ ఈ ఉష్ణోగ్రతతో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఆంధ్రప్రదేశ్ ప్రజలు. మధ్యప్రదేశ్‌లో అత్యధికంగా 138 రోజులు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీని తర్వాత స్థానాల్లో ఉత్తరప్రదేశ్ లో 113 రోజులు, హిమాచల్ ప్రదేశ్ లో 112 రోజులు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఒకవైపు సాధారణం కంటే అత్యధిక ఉష్ణోగ్రతతో హీట్ వేవ్ పెరుగుతున్న ఆంధ్రప్రదేశ్‌లో చలి రోజుల సంఖ్య కూడా తగ్గుముఖం పట్టడం విశేషం. 2022వ సంవత్సరంలో ఒక్కరోజు మాత్రమే పూర్తి స్థాయిలో చలిగాలులు నమోదయ్యాయి. ఇది ఆంధ్రప్రదేశ్ లో గత 12 ఏళ్లలో కనిష్టం. ఈ నవంబర్‌లో కూడా ఇలాంటి పరిస్థితులు నెలకొని శీతాకాలంలో సాధారణ ఉష్ణోగ్రతల కంటే ఎక్కువగా నమోదవుతున్నాయి.ఈ విపరీతమైన ఉష్ణోగ్రతలతో ఆంధ్రప్రదేశ్‌లో 45 మంది ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు 9,000 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. కోస్తాతీర రాష్ట్రంగా ఉన్నందున..ఆంధ్రప్రదేశ్ లో చోటు చేసుకుంటున్న వాతావరణ మార్పులు పంటల ఉత్పత్తులపైనా చాలా హాని చూపిస్తాయి. ప్రతి వేసవిలో ఒకటి లేదా రెండు హీట్‌వేవ్ స్పెల్ లు అత్యధిక ఉష్ణోగ్రతలను నమోదు చేస్తుండగా ముఖ్యంగా మే నెల సెకండ్ ఆఫ్ లో ఒక స్పెల్ వారం పాటు ఉంటుంది. గత దశాబ్ద కాలంలో దేశంలోనే అత్యధికంగా వడదెబ్బ వల్ల ఏపీ లో మృతుల సంఖ్య పెరిగింది. భిన్నమైన దృశ్యం ఆవిష్కరింపబడింది. ఉదాహరణకు వాల్తేరు సెంటర్ లో ఈ ఏడాది జూన్ 10న 43.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు అయింది. ఇది వైజాగ్ నగరంలో ఆల్ టైమ్ రికార్డు. అత్యధిక గరిష్ట ఉష్ణోగ్రత 1978 లో నమోదైన 42 డిగ్రీల సెల్సియస్‌ని అధిగమించింది. జూన్ 17న శ్రీకాకుళంలోని ఎచ్చెర్లలో ఈ సీజన్‌లో అత్యధికంగా 46.8 డిగ్రీల సెల్సియస్ నమోదైంది.జూన్‌లో హీట్‌వేవ్ పరిస్థితులతో విద్యాసంస్థలు కొత్త విద్యా సంవత్సరం ప్రారంభాన్ని సైతం వాయిదా వేయవలసి వచ్చింది. ప్రతికూల వాతావరణం కారణంగా వేసవి సెలవల తర్వాత తిరిగి తెరిచినా చాలా రోజుల తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను కొద్ది రోజుల పాటు ఉదయం 7:30 నుండి 11:30 వరకు మాత్రమే నిర్వహించింది.ఆంధ్రా యూనివర్శిటీ వాతావరణ, సముద్ర శాస్త్ర మాజీ విభాగాధిపతి ప్రొఫెసర్ ఒఎస్ఆర్‌యు భాను కుమార్ టీవీ9 తో మాట్లాడుతూ.. గత ఎనిమిదేళ్లు భూమిపై అత్యంత అత్యధిక ఉష్ణోగ్రతలు కలిగిన సంవత్సరాలుగా నమోదయ్యాయన్నారు. గ్లోబల్ వార్మింగ్ కారణంగా ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతున్నాయనీ, గ్లోబల్ వార్మింగ్ వాస్తవాన్ని అర్థం చేసుకుని తదనుగుణంగా వ్యవహరించాల్సిన సమయం ఇదన్నారు ప్రొఫెసర్ భాను కుమార్ అన్నారు.

## ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంపులు తహసీల్దారు వీరేంద్ర గౌడ్



పెద్దకడబూరు డిసెంబరు 01(విభారె న్యూస్) ప్రతి నిధిపెద్దకడబూరు మండలం తహసీల్దారు వీరేంద్ర గౌడ్ మాట్లాడుతూ డిసెంబర్ 2, 3 తేదీల్లో జరిగే స్పెషల్ క్యాంపెనింగ్ ను పెద్దకడబూరు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వీరేంద్ర గౌడ్ శుక్రవారం తెలిపారు. స్పెషల్ సమ్మర్ రివిజన్ - 2024 లో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు పెద్దకడబూరు మండలంలోని అన్ని పోలింగ్ బూతులలో బీల్వోలు అందుబాటులో ఉండి 2024 జనవరి 1 లోపు 18, 19 ఏళ్లు కలిగిన యువతను కొత్త ఓటర్ నమోదు, ఓటర్ కార్డులో ఏవైనా తప్పులు ఉంటే సరి చేసుకోవాలన్నారు

## ప్రతి నోట అదే మాట మా నమ్మకం నువ్వే జగనన్న, మా భవిష్యత్తు గ్యారెంటీ నువ్వే బాలనాగరెడ్డి



పెద్దకడబూరు డిసెంబర్ 01 ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండల పరిధిలో కంబాలదిన్నె గ్రామంలో. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్ పాలన.. మంత్రాలయం నియోజకవర్గం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి. యువనేత ప్రదీప్ రెడ్డి. పురుషోత్తం రెడ్డి రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు.. మంచి జరగాలంటే ఆంధ్రకు జగనే కావాలా.. మంత్రాలయం ఇంకా. అభివృద్ధి కావాలంటే. బాలనాగిరెడ్డి నాలుగోసారి ఎమ్మెల్యే కావాలి.. అంటూ ప్రతి గడప ప్రతి నోటా. అదే.మాట.. వైఎస్ఆర్సీపి నాయకులు.. గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ.. సంక్షేమ ఫలాలు గురించి..రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి గురించి.జగనన్న పాలన బాగుందా..అని అడిగితే..నా పెద్ద కొడుకు జగన్ పాలనే బాగుంది. అంటూ ప్రతి నిరుపేద కుటుంబాలు తెలుపుతున్నారు...ఈ కార్యక్రమంలో. వైఎస్ఆర్సీపి నాయకులు ఆల్లయ్య. చిన్న బీమా రాయుడు. మహానంది. శేఖర్. భీమ రాయుడు. తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ప్రోటీన్ ఫుడ్ కిట్స్ పంపిణీ చేసిన నంద్యాల రెడ్ క్రాస్



----విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 01-మంచి ఆహారపు అలవాట్లు, నడవడిక, స్వచ్ఛంద రక్తదానం ద్వారా కూడా ఎయిడ్స్ ను నియంత్రించవచ్చని ఎపిఎస్పిడి సిఎల్ డైరెక్టర్ డాక్టర్ శశికళరెడ్డి పేర్కొన్నారు.నంద్యాల పట్టణ శివారు ఎస్ఆర్బిసి కాలనీలో గల పరివర్తన సెంటర్ నందు ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ బృందం ముఖ్య అతిథులుగా హాజరై దాదాపు 100 మంది హెచ్ఐవి బాధితులకు దాతల సహకారంతో ప్రోటీన్ ఫుడ్ కిడ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కోశాధికారి నాగేశ్వరరావు, కార్యవర్గసభ్యుడు ఉస్మాన్ భాష, మండల చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, డిఎఫ్ఓ రాజునాయక్, ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ డాక్టర్ శశికళ రెడ్డి,గుండం నాగేశ్వర్రెడ్డి, రామసుబ్బయ్య తదితరులు పాల్గొని పరివర్తన సెంటర్ ను నడుపుతున్న స్వర్ణ, అబ్రహం దంపతులను అభినందించారు. రెడ్ క్రాస్ ప్రోటీన్ ఫుడ్ కిడ్స్ కు మాస్టర్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు సలీం, ఫయాజ్ , టెలిఫోన్ రిటైర్డ్ ఉద్యోగి రామచంద్రుడు, సలీంనగర్ కు చెందిన అబ్దుల్ బాసిత్ తదితరులు సహకరించారు. అనంతరం హెచ్ఐవి గురించి మరింత తెలుసుకోవడం ద్వారా మరియు ఆ జ్ఞానాన్ని ఇతరులతో పంచుకోవడం ద్వారా హెచ్ఐవి వ్యాధి ప్రబలకుండా ఆపుతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను

# నిద్రమత్తులో స్థానిక ప్రజా ప్రతినిధులు ....

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 1 పట్టణ మున్సిపల్ పరిధిలోని 19 వ వార్డులో కాలువ ఏర్పాటు చేసి వార్డులోని ప్రజలు ఎదుర్కొంటున్న కాల్వ సమస్యను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్ డిమాండ్ చేశారు శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ గారికి వినతి పత్రం అందించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని సుందర్ సింగ్ కాలనీలో (రైల్వే మసీద్ సందు) నూతనంగా సిసి రోడ్డును ఏర్పాటు చేయడం జరిగిందని కానీ కాలువలో ఏర్పాటు చేయడంలో గుత్తేదారులు వార్డు మున్సిపల్ కౌన్సిలర్ పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు కాలువ లేకపోవడం వల్ల మురికి నీరు పారిశుధ్యం రోడ్డుపై ప్రవహిస్తూ ఉండడంతో ఆ నీరు ఇండ్లలోకి వస్తుందని దానివల్ల కాలనీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ అనేకమంది వార్డులోని పిల్లలు వృద్ధులు ప్రజలు అనేక అంటూ రోగాల బారిన చర్మవ్యాధుల బారిన పడుతూ హాస్పిటల్ పాలవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు అంతేకాక వర్షాకాలంలో కురుస్తున్న నీరు ఇండ్లలోకి ప్రవేశించడంతో అవార్డులోని ఇండ్లు అన్ని చిన్నపాటి చెరువులుగా తయారవుతున్నాయని వారు తెలిపారు వార్డులోని ప్రజా సమస్యల పరిష్కరిస్తానని మున్సిపల్ ప్రజాప్రతినిధిగా ఎన్నికైనటువంటి 19వ వార్డు కౌన్సిలర్ గారు ఏ ఒక్కరోజు కూడా వార్డులో పర్యటించి ప్రజల సమస్యలను పరిష్కరించిన పాపాన పోలేదని వారు అన్నారు ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ప్రజా సమస్యలైన కాలువలు రోడ్లు మరియు అత్యవసర పనులు చేపట్టి ప్రజా సమస్యలను పరిష్కరించాలని వార్డు సచివాలయాలకు ఒక్కొక్క సచివాలయానికి 20 లక్షల రూపాయలు (గ్రాండ్స్) మంజూరు చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు చెబుతా ఉంటే వార్డ్ ప్రజా ప్రతినిధి నిర్లక్ష్యం వల్ల రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న పట్టణ కేంద్రంలోని వార్డులలో ప్రజలకు అత్యవసరమైన స్థానిక సమస్యలు గుర్తించి పరిష్కరించాల్సిన వార్డు ప్రజాప్రతినిధి నిర్లక్ష్యానికి నిదర్శనమే ఈ కాలనీలోని ప్రజలు పడుతున్న కాలువ సమస్యని వారు ఎద్దేవా చేశారు. ప్రజల ఓటుతో



ఎన్నికైన ప్రజాప్రతినిధులు అయి ఉంటే ప్రజా సమస్యలు గుర్తుండేవని డబ్బుతో కొనితెచ్చుకున్న పదవిలో ఉన్న స్థానిక ప్రజా ప్రతినిధికి వార్డులోని ప్రజా సమస్యలు ఏ విధంగా పడతాయని వారన్నారు మున్సిపల్ ఎన్నికలు పూర్తయి రెండు సంవత్సరాలు దాటిన ఒకసారి కూడా వార్డు ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగినవి ఒకటి కూడా లేవని ఇలాంటి ప్రజా ప్రతినిధులు ఉన్న ఒకటే లేకున్నా ఒకటేనని తెలిపారు. వార్డులోని ప్రజా సమస్యలను ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంచి నిద్రమత్తులో ఉన్న స్థానిక ప్రజా ప్రతినిధి నిద్రమత్తును స్థానిక మహిళలని కూడగట్టి వదిలిస్తామని వారు హెచ్చరించారు ఇప్పటికైనా వార్డులోని సుందర్ సింగ్ కాలనీ రైల్వే మసీదు సందు నందు నివసిస్తున్న ప్రజల కాలువ సమస్యను తక్షణమే పరిష్కరించాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో శ్రీరాంనగర్ సీపీఎం శాఖ కార్యదర్శి షేమిమ్ బేగం,సుందర్ సింగ్ కాలనీ సీపీఎం శాఖ నాయకురాలు అమృత,మా దేవి, రిజ్వాన,ముంతాజ్ బేగం, హుస్సేన్ బి,ఐద్వాపట్టణ నాయకురాలు షబానా, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు ఇర్ఫాన్ బేగం పాల్గొన్నారు

## హ్యాండ్స్ ఆధ్వర్యంలో హెచ్ఐవి పై అవగాహన సదస్సు.....





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:- డిసెంబర్ 1 డోన్ పట్టణం లో ప్రపంచ ఎయిడ్స్ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని డోన్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మైమోనిషా సహకారంతో హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి డోన్ సీనియర్ సివిల్ జడ్జ్ తంగమని ముఖ్యఅతిథిగా విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ తంగమని మాట్లాడుతూ హెచ్ఐవి పై అవగాహన కలిగించడం మనందరి బాధ్యత అని విద్యార్థులకు తెలియచెప్పారు. హెచ్ఐవి అనేది అసురక్షిత శృంగారం, కలుషితమైన సూదుల ద్వారా సంక్రమించే ప్రమాదం ఎక్కువగా ఉన్నాయని మరియు హెచ్ఐవి ఉన్న తల్లి నుండి బిడ్డకు పాల మాత్రమే సంక్రమిస్తుందని మరే ఇతర కారణాలవల్ల వ్యాధి వ్యాప్తి చెందదు అని ప్రతి ఒక్కరూ వ్యాధిపై అప్రమత్తత అవసరమని సివిల్ జడ్జ్ తంగమని అన్నారు. హెచ్ఐవి తో జీవిస్తున్న వారిని ఆదరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ హనీఫ్, వైద్యుడు శశి కుమార్, అరుణ్ కుమార్, సీతామహాలక్ష్మి ఉపాధ్యాయులు విజయలక్ష్మి, ఆదెమ్మ, ఝాన్సీ రాణి, హ్యాండ్స్ ప్రోగ్రాం మేనేజర్ మధుకుమార్ వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బి.సి. భవన్ లో కనకదాస జయంతి వేడుకలు..






విభారె న్యూస్ డిసెంబర్ 01 కర్నూలు..కర్నూల్ లో బిసి భవన్ లో కనక దాస జయంతి 536 వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిచిన సభ లో జాతీయ కురుమ కుర్బ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కురువ నాగేష్ మాట్లాడుతూ కర్నూల్ 6 లక్ష 32 వేల కురువ జనుబ కలిగి ఉన్నాము. సీఎం రెడ్డి కి కనకదు జయంతి ప్రభుత్వాలు నిర్మించినందుకు. సీఎం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జాతీయ కురుమ కురుబ సంక్షేమ సంఘం. సంఘాల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం కానీ 2024లో సీఎం ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గుర్తించి మాకు కర్నూలు జిల్లాలో 2 ఎమ్మెల్యే ఒక ఎంపీ టికెట్ ఇవ్వాలని సీఎం. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని కోరుచున్నాను మళ్లీ 2024 లో మీ వెంటఉండిభారీభారీమెజార్టీతో గెలిపించి సీఎం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని సీఎం చేస్తామని మాట ఇస్తున్నాం తేదీ 30/11/2023 గురువారం.ఉదయం 11 గంటలకు..

## ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన అవసరం

### ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆళ్లగడ్డలో ర్యాలీ



ఫోటో రైట్ అప్ :- ర్యాలీ ప్రారంభిస్తున్న దృశ్యంఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 01 విభారె న్యూస్ :- ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన అవసరమని ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారిణి డాక్టర్. రాధిక, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డా. నరసింహ, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు లు అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణం లో చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ప్రజ్ఞ డిగ్రీ కళాశాల ఎన్సిసి విద్యార్థులు, కె వి సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ ప్రజల్లో అవగాహన పెంచుకుని, ఎయిడ్స్ నియంత్రణ కు కృషి చేయాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నాలుగు రోడ్ల ప్రధాన కూడలి చేరుకుంది. ఈ కార్యక్రమంలో చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సిబ్బంది, ఆసుపత్రి సూపర్వైజర్ దస్తగిరి రెడ్డి, ఆశ వర్కర్లు , అంగన్ వాడి కార్యకర్తలు, మెప్మ సి ఎమ్ ఎమ్, సీ ఓ లు సిబ్బంది, ప్రజ్ఞా కళాశాల ప్రిన్సిపాల్ శివరామ రెడ్డి, కేవి సుబ్బారెడ్డి డిగ్రీకళాశాల సిబ్బంది విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు , ఐసీటిసి కౌన్సిలర్ దేవకుమారి, ల్యాబ్ టెక్నీషియన్ లు, టీబీ సూపర్వైజర్, కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు ఎమర్జెన్సీ ఎక్విప్మెంట్ విరాళం. విరాళం అందజేసిన గుంతకల్లు నివాసి ఉషారాణి...

విభారె న్యూస్ డిసెంబర్ 1 కర్నూలు... కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఎమర్జెన్సీ ఎక్విప్మెంట్ మెడికల్ విభాగంలో కోవిడ్ సమయంలో లక్ష్మీబాయి అనే పేషెంట్ కు చేసిన సేవలకు వారి కుమార్తె అయిన ఉషరాణి (గుంతకల్ నివాసి)1లక్ష రూపాయలు గల వైద్యపరికరాల కొనుగోలుకు మెడికల్ విభాగానికి విరాళం చేసినట్లు తెలియజేశారు.ఉషా రాణి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఆస్పత్రిలో మెడికల్ విభాగం అద్భుతమైన సేవలు అందిస్తోందని,ఎంతో మంది పేదలు మెరుగెన వైద్యులు చేస్తున్న సందర్భంగా వారు తన వంతు సహాయం కింద విరాళం చేసినట్లు తెలిపారు.ఆసుపత్రిలో ప్రతిరోజు ఎంతో మంది పేదలుమెరుగైన వైద్యసేవలు పొందుతున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమానికి కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్, డా.సుధాకర్, మెడికల్ విభాగపు వైద్యులు డాక్టర్ రాజశేఖర్, డా.శ్రీరాములు, డా.లక్ష్మీబాయి, డా.విద్యాసాగర్, డా.దమం శ్రీనివాసులు, ఇతర వైద్యులు తదితరులు పాల్గొన్నట్లు,ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.వి .వెంకటరంగా రెడ్డి తెలిపారు.



## పొలం బడి ద్వారా రైతుకు అధిక ఆదాయం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 01- శుక్రవారం నంద్యాల మండలము అయ్యలురు గ్రామము నందు మండల వ్యవసాయ అధికారి నంద్యాల వారి ఆధ్వర్యంలో పోలంబడి క్షేత్ర దినోత్సవము నిర్వహించారు .ఈ కార్యక్రమములో బాగంగా వ్యవసాయ అధికారి ప్రసాద రావు మాట్లాడుతూ అయ్యలూరు గ్రామములో వరి పంటలో గత 14 వారముల నుండి పోలంబడి కార్యక్రమము నిర్వహించి ఎంపిక చేసిన పొలములో విత్తన శుద్ధి దగ్గర నుండి పంట కోత కోసేవరకు పాటించిన యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు . అలాగే పోలంబడి రైతులతో మాట్లాడుతూ సాధారణ వరి సాగుకు మరియు పోలంబడి ద్వారా సాగు చేసిన వరి పంటకు అయ్యే ఖర్చుల వివరాలను తెలిపి పొలంబడి ద్వారా పర్యావరణాన్ని, నేల సారవంతాన్ని కాపాడుతూ అధిక ఆదాయము పొందవచ్చునని తెలియజేశారు.ఈ పొలం బడి ద్వారా రైతులు పంటలకు మేలు చేసే కీటకాలను మరియు హాని చేసే కీటకాలను గుర్తించి అవసరం అయినప్పుడు మాత్రమే సస్యరక్షణ చర్యలు తీసుకునేలా మరియు పంటకు అయ్యే ఖర్చులను తగ్గించుకునే విధానము తెలుసుకునే విధముగా పొలంబడి కార్యక్రమము జరిగింది. అదేవిధముగా ప్రతి రైతు తమ కుటుంబ అవసరాల మేరకైనా పురుగు మందులు వాడకుండా వరి పంటను పండించుకోడం వలన వారి ఆరోగ్యం కాపాడుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ ముక్తార్ బాషా,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు అనిల్ కుమార్ రెడ్డి, షర్మిల, మాధురి, పాలంబడి రైతులు మరియు అయ్యలురి గ్రామ రైతులు పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190